RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

TV4 తెలుగు

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 117 బుధవారం ఫిబ్రవరి19 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

-చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని తిరుపతి,చంద్రగిరి, పాకాల, రామచంద్రాపురం మండలాలకు సంబంధించిన పలువురికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 35 లక్షల 48వేల 696 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం



మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా:సిఎంఆర్ఎఫ్ చెక్కలను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానితిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రగిరి, తిరుపతి,రామచంద్రాపురం, పాకాల మండలాల పరిధిలోని పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయ నిధి ద్వారా సుమారు 35 లక్షల 48వేల 696 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే పులివర్తి తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.ఈ కార్యక్రమం లో టీడీపీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రమేష్‌కు ఘన స్వాగతం



-సీఎం రమేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా ఏర్పాటు చేసిన కోలా ఆనంద్

మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి:భారతీయ జనతా పార్టీ నేత, అనకాపల్లి ఎంపీ, సెంట్రల్ రైల్వే స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ శ్రీ సీఎం రమేష్ పుట్టినరోజు సందర్భంగా లోటస్ గ్రాండ్ హొటల్ నందు ఘనంగా పుట్టినరోజు వేడుకలను రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఘనంగా ఏర్పాటు చేశారు. దానికి ముందు ప్రత్యేక విమానంలో తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న సీఎం రమేష్ శ్రీకాళహస్తీశ్వరా స్వామీవారి శేషవస్త్రంతో సత్కరించి స్వామీ వారి తీర్థప్రసాదాలు ఇచ్చి ఎయిర్పోర్ట్ నందు కోలా ఆనంద్ ఘనంగా స్వాగతం పలికారు. తదుపరి ఆయనకు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్, దుశ్శాలవులతో, గజపూలమాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, బీడీ బాలాజీ, నవీన్ రాయల్, అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, బగీర్తి వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్, సూర బిందు కుమార్, గిరిధర్ సాయి, చైతన్య రాయల్, నానీ, పేట సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# బంకర్ బాధితులకు అండగా



-బంకర్ బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటాం -నున్నా నాగేశ్వరరావు సిపిఎం జిల్లా కార్యదర్శి

సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి: ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కిష్టారం సైలో బంకర్ బాధితులకు న్యాయం జరిగే వరకూ సిపిఐ(ఎం )అండగా ఉంటుందని సిపిఐ( ఎం ) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు అన్నారు. సోమవారం సిపిఐ(ఎం) జిల్లా నాయకుల బృందం కిష్టారం గ్రామంలో అంబేద్కర్ కాలనీ, బీసీ కాలనీలో ఇండ్లను పరిశీలించి సైలో బాధితుల దీక్ష శిబిరాన్ని సందర్శించారు. వారితో బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నిన్న నాగేశ్వరావు మాట్లాడుతూ బంకర్ నైనా తీయాలని లేకుంటే బాధితుల కుటుంబాలకు పునరావసం కల్పించాలని సింగరేణి అధికారులను డిమాండ్ చేశారు. బాధితుల తరఫున అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలన్నారు. జిల్లాలో ఉన్న మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని బాధితుల సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, సత్తుపల్లి టౌన్ కార్యదర్శి కొలికి పోగు సర్వేశ్వరరావు, తల్లాడ పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, డివిజన్ కమిటీ సభ్యురాలు పాకాల పాటి ఝాన్సీ, అయినంపూడి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



# నూతనకమిటీ ఎన్నిక

-శ్రీశ్రీశ్రీ త్రికుటేశ్వరాలయ మహాశివరాత్రి ఉత్సవ కమిటీ -ఉత్సవ కమిటీ చైర్మన్ గా ఎంపికైన పోగుల జానయ్య గౌడ్



మనప్రజాప్రతినిధి//పెన్ పహాడ్ ఫిబ్రవరి 18: మండల పరిధిలోని నాగులపహాడ్ శ్రీ త్రికుంటేశ్వరాలయ మహాశివరాత్రి ఉత్సవ కమిటీ మంగళవారం ఎంపిక చేయడం జరిగినదని శ్రీ త్రికుంటేశ్వర దేవాలయ నూతన గా ఉత్సవ కమిటీ చైర్మన్గా ఎంపికైన పోగుల జానయ్య గౌడ్ తెలిపినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగులపహాడ్ గ్రామంలో కాకతీయ రాజుల కాలంలో నిర్మించిన శ్రీ త్రికుంటేశ్వరాలయ మహాశివరాత్రి ఉత్సవాలను గ్రామ ప్రజల, పెద్దల సహకారంతో విజయవంతం చేయాలని ఆయన కోరినారు. శ్రీ త్రికుంటేశ్వర మహాశివరాత్రి ఉత్సవాల ఉత్సవ కమిటీ చైర్మన్గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు పెద్దలకు ఆయన అభినందనలు తెలిపినారు.గౌరవ అధ్యక్షులుకొండ జానకిరాములు గౌడ్ ,సంకరమద్ది శ్రవణ్ కుమార్ రెడ్డి ,సంకరమద్ది నిరంజన్ రెడ్డి ,సంకరమద్ది సుదీర్ రెడ్డి ,ఏపూరి నగేష్ (సి ఆర్ పి ఎఫ్ రిటైర్డ్ ),ఉపాధ్యక్షులుఒగ్గు దేవయ్య ,మచ్చ బక్కయ్య,సంకరమద్ది జగ్గారెడ్డి ,ప్రధాన కార్యదర్శి మీసాల సోమయ్య ,కార్యదర్శి ఎదుళ్ల రాంరెడ్డి ,రాయి రమేష్(రిటైర్డ్ ఆర్మీ),కందుకూరి నరేష్ ,కోశాధికారి సంకరమద్ది దామోదర్ రెడ్డి ,సహాయ కార్యదర్శులు ,నారాయణ వెంకట్రెడ్డి ,మీసాలఇంద్రయ్య ,అనంతుల శ్రవణ్ గౌడ్, ఉత్సవ కమిటీ లో ఎంపికైనారు.

# వివిధ రకరకాల మృతికల నమూనాలు



మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా:స్థానిక ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల సిద్దిపేటలోని వృక్ష శాస్త్ర విభాగం ఇంచార్జ్ డాక్టర్ స్వప్న మార్గదర్శనంలో విద్యార్థులు పరిసర గ్రామం పొన్నాల వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటించి వివిధ రక రకాల మృతికల నమూనాలను సేకరించి ఫ్రాగ్ పద్ధతి ద్వారా సయానో బాక్టీరియా లను ఐసోలేషన్ చేసి వరి పంట పొలాలకు వాడితే పంట దిగుబడి అధికంగా ఉంటుందని కళాశాల విద్యార్థులు జిజ్ఞాస ప్రాజెక్టు ద్వారా నిరూపించారు దీనిలో భాగంగా డాక్టర్ స్వప్న మార్గదర్శనంలో విద్యార్థులు రైతుల వద్దకు వెళ్లి నీలి ఆకుపచ్చ శైవలాలను ఉపయోగించడం వల్ల భూసారం పెరుగుతుందని వరి పంట దిగుబడి అధికంగా ఉంటుందని, నత్రజని అధికంగా ఉత్పత్తి అవుతుంది కాబట్టి రసాయన ఎరువులకు బదులుగా సేంద్రియ ఎరువులుగా వాడచ్చని నిరూపించి వివరించారు. క్షేత్ర పర్యటన వెళ్లిన బృందాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జీవన్ కుమార్ అభినందించారు

# 6వ మహాసభ జయప్రదం చేయాలి




మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:-ఎస్ఎఫ్ఐ జిల్లా 6వ మహాసభను జయప్రదం చేయాలి సంజయ్ కుమార్ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా 6వ మహాసభలను విజయవంతం చెయ్యాలని కోరాడు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజయ్ కుమార్. మంగళవారం కొండపాక మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులను కలిసీ వాళ్ళ సమస్యలను అడిగితెలుసుకున్నారు. కాలేజీ ఆవరణలో ఉన్న బాత్రూంలో నీటి వసతి కలిపిస్తూ, అమ్మాయిలకు సపరేట్ గా బాత్రూం లు ఏర్పాటు చేయాలని, కాలేజి చుట్టూ చెట్లు,రాళ్లు ఉండడంవల్ల పాములు వచ్చే ప్రమాదం ఉందని, కళాశాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ,కళాశాల రాజీవ్ రహదారి కి పక్కన్నే ఉండడం రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి మెయిన్ రోడ్డు పైన స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలనీ కోరాడు. ప్రభుత్వ కళాశాలలో ఎంసెట్ కోచింగ్ ఫ్రీగా ఇవ్వాలని కళాశాలలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకోగా మండల అధ్యక్ష డిగా అనుక్, ఉపాధ్యక్షులుగా అంజి, కార్యదర్శిగా భవాని సహాయ కార్యదర్శులుగా అనిల్, రాకేష్ సభ్యులుగా రమేష్, దినేష్ ఎన్నుకున్నట్టు తెలిపాడు.

# మూడు జన్మలెత్తిన బీఆరెస్ అధికారంలోకి రాలేదు

-ప్రజలు మిమ్మల్ని నమ్మే స్థితిలో లేరు -స్థానిక ఎన్నికల్లో బీఆరెస్ ఇంటికే పరిమితం -కాంగ్రెస్ ప్రభుత్వంలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షం -మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన కేసీఆర్ -పార్లమెంటు నిండు సభలో మీ బిజెపి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చెప్పింది వాస్తవం కాదా-బిజెపి బిఆర్ఎస్ చీకటి స్నేహం బయటపడింది -బిజెపిని గెలిపించేందుకే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడంలేదు-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్యారంటీలు అమలు చేసినందుకే బిఆర్ఎస్ నాయకులు తొండి మాటలు మాట్లాడుతున్నారు -కసిఆర్ లాగా ఫామ్ హౌస్ నుండి పాలన సాగలేదు

-సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్

మనప్రజాప్రతినిధి//సిద్ధిపేట: కెసిఆర్ బిఆర్ఎస్ నాయకులు తలకిందులుగా తపస్సు చేసిన మూడు జన్మలు ఎత్తిన బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ అధికారంలోకి రాదు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎన్ని మాయమాటలు చెప్పిన మిమ్మల్ని నమ్మే పరిస్థితిలో లేరు అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం అవుతుందని అన్నారు. బిఆర్ఎస్ బిజెపి చీకటి స్నేహం బయటపడిందని బిజెపిని గెలిపించేందుకే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ ఇంటికి పరిమితం అవుతుందని గ్రామస్తులు ఊర్లోకి వస్తే తగిన బుద్ధి మీకు చెప్పడం ఖాయమని అన్నారు. మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని స్వయంగా మీ స్నేహమైన పార్టీ బిజెపి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంటులో నిండు సభలో చెప్పింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బిజెపిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించేందుకు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్యారంటీలు అమలు చేసినందుకే ప్రజల నుండి వస్తున్న సానుభూతి ఓర్వలేకే బిఆర్ఎస్ నాయకులు తొండి మాటలు మాట్లాడుతున్నారు అని అన్నారు. కెసిఆర్ లాగా ఫామ్ హౌస్ నుండి పాలన సాగడం లేదని ప్రజల మధ్యలో నుండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతున్నది అని అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించకుండా ప్రజల మనసులు గెలిచేలా ప్రతిపక్ష పార్టీగా మీరు వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు సలీం అనిల్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు



# జర్నలిస్టులకు ప్రమాద భీమా తో భరోసా



**- కలెక్టర్ కోయ శ్రీహర్**
**-టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా పత్రాలు అందజేత.**
**-టీ ఎస్ జే యూ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ ఎన్నిక..**

మనప్రజాప్రతినిధి//పెద్దపల్లి జిల్లా 18 ఫిబ్రవరి:జర్నలిస్టులందరికీ వ్యక్తిగత ప్రమాద భీమా తప్పనిసరి అని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ..నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. టీఎస్ జెయు ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని అన్నారు. కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవునూరి సంపత్ లతో పాటు జిల్లా నూతన కమిటీ బాధ్యులు పాల్గొన్నారు. ఈ సంధర్బంగా నూతనంగా ఎన్నికైన టీ ఎస్ జే యూ జిల్లా కమిటీని కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులు అభినందించారు.ఎన్నికైన టీ ఎస్ జె యూ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ.. అధ్యక్ష కార్యదర్శులుగా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, కారెంగుల సురేష్ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీ ఎస్ జే యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లు రావుల నరేష్, ఆవునూరి సంపత్ లు ప్రకటించారు. అధ్యక్షులుగా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శిగా కారెంగుల సురేష్, కోశాధికారిగా ఇజ్జగిరి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా కొయ్యల రాజమల్లు, పరకాల లక్ష్మీనారాయణ గౌడ్, సహాయ కార్యదర్శులుగా తోట సతీష్, దాసరి వెంకట్, కన్నూరి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా కండె రవీందర్, కలువల రవికుమార్, ఈసీ మెంబర్లుగా తాంబూరి తిరుమలేష్ , కె రాజేందర్, సంకే రాజు, కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

# కార్డెన్ అండ్ సెర్చ్



మనప్రజాప్రతినిధి//చేర్యాల: చేర్యాల పట్టణ కేంద్రంలోని పెద్దమ్మగడ్డ ప్రాంతంలో సిపి అనురాధ ఐపీఎస్ ఆదేశాల మేరకు కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం ఈ కార్యక్రమంలో సిఐ ఎల్ శ్రీను, ఎస్సై నిరేష్, పోలీస్ సిబ్బంది పోలీస్ డాగ్స్ తో ఇంటింటి కి వెల్లి సెర్చ్ చేయడం జరిగినది అలాగే పేపర్ లేని బైకులు మరియు అనుమానాస్పదంగా ఉన్న వాహనాలను సెర్చ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సై

నిరేష్ మాట్లాడుతూ పోలీసులు చేసే రెగ్యులర్ తనిఖీల్లో భాగంగానే అనుమానస్పదంగా ఉండే వాహనాలను మరియు ఎవరైనా మాదకద్రవ్యాలను సప్లై చేస్తున్నారా గంజాయి అమ్ముతున్నారా అనే కోణంలో సెర్చ్ చేయడం జరుగుతుందని అన్నారు దీనికి ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు వాహనదారులు బైక్పై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించవలనని దీని ద్వారా ప్రమాదాల నివారించవచ్చునని అన్నారు సిఐఎల్ శ్రీను మాట్లాడుతూ కార్డెన్ అండ్ సెర్చ్ లో భాగంగా ఈరోజు పెద్దమ్మ గడ్డలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని దీని ద్వారా ఎవరైనా అక్రమంగా మాదకద్రవ్యాలు నిల్వచేసిన అక్రమమైన వాహనాలను తీసుకొచ్చి దాచిపెట్టిన వారిని పట్టుకొని కోర్టులో అప్పగిస్తామని అన్నారు ఎవరైనా మీ ఏరియాలో చట్ట వ్యతిరేక పనులు చేసిన వెంటనే 100కు డయల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని



అలాగే ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలెనని ట్రిపుల్ రైడింగ్ లాంటివి చేయకూడదని అలా ఎవరైనా చేస్తే చట్టపర మైన చర్యలు తీసుకుంటామని అన్నారు యువత ఇప్పుడు సైబర్ నేరాల్లో కూడా మోసపోతున్నారని అలాంటివి జరిగినప్పుడు పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో పోలీస్ డాగ్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్చెక్కులుపంపిణీ

మనప్రజాప్రతినిధి //కొండపాక మండల్:అనారోగ్య కారణాల వల్ల హాస్పిటల్లో చికిత్స పొందిన దుద్దెడ గ్రామానికి చెందిన గాజుల పాటి మధుకు14500, తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన షేక్ మదార్ భి కు58500 ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను మంగళవారం రోజు అందించారు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలు అకస్మాత్తుగా అనారోగ్యం బారినపడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాగా పని చేస్తుందన్నారు .గత సమైక్య ఆంధ్రుల పాలనలో తెలంగాణ ప్రజలకు సీఎంఆర్ఎఫ్ అంటే ఏంటో కూడా



**-సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత కుమార్ యాదవ్**

తెలియదని, ఆంధ్ర ముఖ్యమంత్రి తెలంగాణ వారికిఇలాంటి విషయాల్లో సహకరించే వారే కారని, కానీ నేడు తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మంచి ఆలోచన వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజల కు ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది అన్నారు.గజ్వేల్ నియోజకవర్గం లోని ప్రజలు ఎవరైనా అకస్మాత్తుగా అనారోగ్యం పాడిన పడి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నట్లయితే సీఎంఆర్ఎఫ్ లేదా ఎల్ఓసి ద్వారా ఆర్థిక సాయంకు తోడ్పాటును అందిస్తామని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులు మంజూరుకు కృషి చేసిన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు , ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము కనుక నర్సింలు, ఎండి. ముజ్జు, గాధగోని రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంకు కృతజ్ఞతలు





**-ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన సహకార సంఘాల చైర్మన్లు**

మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్:సహకార సంఘాల పదవీకాలం ముగిసిన సందర్భంగా తిరిగి ఆరునెల కాలం పొడిగించినందుకు టీజీ క్యాబ్, డిసిసిబిల చైర్మన్లు మంగళవారం రోజు హైదరాబాద్ వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జానారెడ్డి లను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్లు సత్తయ్య,రమేష్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,బోజా రెడ్డి,వేంకటేశ్వర రావు, కొండపాక ప్యాక్స్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు పాల్గొన్నారు.

# రంజాన్కు స్వాగతం ముస్లిం

సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి:ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణం18-02-25(మంగళవారం )- స్థానిక లక్ష్మి ప్రసన్న ఫంక్షన్ హాల్ - లో పవిత్ర రంజాన్ కుస్వాగతం పలుకుతూ ముస్లిం సోదరీ మణులతో కలిసి “దీని ఇజ్ తెమా “ ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ పది రోజుల లో ప్రారంభం కానున్న పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా



**-రంజాన్ కు స్వాగతం ముస్లిం మహిళల ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరైన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**

ముస్లిం సోదర సోదరీమణులు ఎంతో భక్తి శ్రద్ధలతో నెలరోజుల పాటు రోజాలు (ఉపవాసాలు) ఉండడానికి సంసిద్ధం కావాలని,ప్రపంచ శాంతి కోసం,అందరి కోసం అల్లాహ్ ను ప్రార్థించాలని కోరారు.మతసామరస్యం రంజాన్ మాసం లో వెల్లివిరియాలని ,అన్ని మతాల వారు అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ళ వలే కలసి మెలసి ఉండడమే భారత దేశం గొప్పతనం అని అన్నారు.ప్రభుత్వ పరంగా మసీదులు,ఈద్గాహ్ లలో ఎలాంటి ఏర్పాట్లు చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నకేశవరావు,యండి కమల్ పాషా, ముస్లిం పెద్దలు జామే మస్జిద్ కమిటీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, షేక్ యూసఫ్, వెంగళరావు నగర్ కాలనీ



మేరాజ్ మస్జిద్ కమిటీ అధ్యక్షుడు షేక్ సలీం, సెక్రటరీ మస్తాన్,అమీరుద్దీన్,సమీవుద్దీన్,షరీఫుద్దీన్,ముబారక్,జియావుల్ హక్,ఖలీల్, షేక్ బుడెన్,యండి గఫార్,నాగుల్ మీరా, షేక్ మౌలాలి,మౌలానా, అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కబడ్డీ పోటీలకు ఎంపిక

నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి(కల్లూరు): సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన సంకబుడ్డి అనిల్ యాదవ్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల ఆదిలాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సూర్యాపేట జిల్లా ప్రథమ స్థానం సాధించడంలో అనిల్ యాదవ్ ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచాడు. రాష్ట్రస్థాయి పోటీల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 25 మంది కబడ్డీ క్రీడాకారులను ఎంపిక చేసి వారికి ప్రాక్టీస్ మ్యాచ్ లు నిర్వహించగా అనిల్ కుమార్ తన ఆల్ రౌండర్ ప్రదర్శనతో తెలంగాణ పురుషుల సీనియర్ కబడ్డీ జట్టుకు ఎంపిక అయ్యాడు. ఈనెల 20 నుండి 23 వరకు ఒడిస్సా రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేశారు. అనిల్ యాదవ్ నిరుపేద కుటుంబానికి చెందిన సంకబుడ్డి గోపి పద్మల కుమారుడు. గోపి ట్రాక్టర్ మెకానిక్ గా పనిచేస్తున్నాడు.నిత్యం తల్లిదండ్రులు మెతుకుకై చేసిన పోరు అతడిని జాతీయ స్థాయిలో రాణించడానికి అవకాశం ఏర్పడింది. కబడ్డీ కూత అంటే కల్లూరు అనే గుర్తింపు ను సంకబుడ్డి అనిల్ యాదవ్ జాతీయ స్థాయిలో నిలిపాడు. కబడ్డీ ఆటలో నిత్యం తండ్లాడుతూ కల్లూరు కు జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చాడు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తోటి క్రీడాకారులు అనిల్ యాదవ్ ఎంపిక పట్ల హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు



–జాతీయ స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికైన అనిల్ యాదవ్

# నిరుపేద ఆర్యవైశ్యులకు అండగా

సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి:నిరుపేద ఆర్యవైశ్యులకు వాసవి క్లబ్ అండగా ఉంటుందని,వాసవి క్లబ్ ఖమ్మం జిల్లా 106 ఏ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన పరిటాల వరలక్ష్మి మంగళవారం అకాల మృతి చెందడంతో, దహన ఖర్చుల నిమిత్తం వాసవి క్లబ్ బుగ్గపాడు కపుల్స్ అధ్యక్షుడు కొనగల సతీష్ ఆధ్వర్యంలో వరలక్ష్మి కుటుంబ సభ్యులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాసవిక్లబ్ బుగ్గపాడు కపుల్స్ సేవలను ప్రశంసించారు. రీజియన్ సెక్రటరీ దూపకుంట్ల వీర రాఘవులు ఇచ్చిన సమాచారంతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ సహకారముతో తక్షణమే ఈ నగదును మంజూరు అయ్యేవిధంగా కృషి చేశామన్నారు. బుగ్గపాడు క్లబ్ పరిధిలోని 14 గ్రామాల్లో నివాసముంటున్న ఆర్యవైశ్యులు ఎవరైనా చనిపోతే టీ, అల్పాహారం, భోజనాలు ఏర్పాటుచేసి దహన సంస్కారాలు అయ్యేవరకు పర్యవేక్షించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ ఆఫీసర్ గంగిశెట్టి గంగాధర జగదీష్,వైస్ గవర్నర్ మా శెట్టి వరప్రసాద్, డిస్ట్రిక్ట్ ట్రెజరర్ గుంటుపల్లి దివాకర్ గుప్తా, వాసవి క్లబ్ అధ్యక్షులు పసుమర్తి రామ్మోహన్ రావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, కర్పూరపు మురళి, మాడ సాయిరాం, వేములలక్ష్మీనారాయణతదితరులు పాల్గొన్నారు.




# వైద్యశిభిరం ఏర్పాటు

మనప్రజాప్రతినిధి//కొండపక మండల్: –జప్తి నాచారం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వడ్లకొండ రవీందర్సిడబ్ల్యూసి మెంబర్,ఐఎన్టియుసిఅధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో అతిథి హాస్పిటల్ గజ్వేల్ సౌజన్యంతో జప్తి నాచారం గ్రామంలో మంగళవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో గ్రామంలోని ప్రజలకు పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తగు మందులు అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం , తీగుల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్త, సర్పంచ్ భాను ప్రకాష్, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్, అంకిరెడ్డి పల్లి ఉపసర్పంచ్ నర్సింగరావు,నాగరాజు, బ్రహ్మం, శ్రీనివాస్, నర్సిములు,వీరబ్రహ్మం, కిషన్, సంజీవ్, కర్ణాకర్, కొమురయ్య, రమేష్, రాజయ్య, మల్లయ్య ,భాను చందర్, కుంచం రవి, మల్లికార్జున్, సుభాష్, ఐఎన్ టియుసి నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



–జప్తి నాచారం గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వడ్లకొండ రవీందర్




# జాతీయ భద్రతా మాసోత్సవం





మనప్రజాప్రతినిధి//తిరుపతిజిల్లా:శ్రీసిటీ అకార్డ్ స్కూల్ లో జాతీయ భద్రతా మాసోత్సవం రోడ్డు ప్రమాదాల నివారణకు పశువులకు రేడియం నెక్ బెల్టుల ఏర్పాటు..జాతీయ భద్రతా మాసోత్సవంలో భాగంగా, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి మరియు రోడ్లపై సంచరించే పశువులను రక్షించడానికి శ్రీసిటీలోని అకార్డ్ స్కూల్ వినూత్న ప్రచార కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పశువులకు రేడియం రిఫ్లెక్టివ్ కాలర్ బెల్ట్‌లను కట్టారు. రేడియం వెలుతురుతో రాత్రి సమయంలో పశువులకు కంటి చూపు మెరుగుపడి, వాహనాలను ఢీకొనే ప్రమాదాలు తగ్గుతాయి.పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీసిటీ డైరెక్టర్ నిరీషా సన్నారెడ్డి, అకార్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ బృందా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరీషా మాట్లాడుతూ, ఈ ఆలోచనాత్మకమైన చొరవ సామాజిక బాధ్యత పట్ల అకార్డ్ స్కూల్ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. రేడియం రిఫ్లెక్టివ్ కాలర్ బెల్ట్‌ల విధానం ఇటు పశువులకు, అటు వాహనదారుల భద్రతకు ఎంతగానో ఉపయోగకరమని పేర్కొంటూ పాఠశాల యాజమాన్యాన్ని ఆమె ప్రశంసించారుఈ ప్రచారంలో ఇప్పటివరకు 150కి పైగా పశువులకు విద్యార్థులు ఫ్లోరోసెంట్ ఫ్లిప్-ఫ్లాప్ బెల్ట్‌లను ఏర్పాటు చేయగా, దీనిని మరింత విస్తరించే ప్రణాళికలతో ఉన్నారు. పశువుల యజమానులతో సమావేశమై, వారికి రేడియం బెల్ట్‌లను అందించడంతో పాటు జంతువులను రోడ్లపైకి రాకుండా నిరోధించేలా బాధ్యతాయుతమైన యాజమాన్యాన్ని ప్రోత్సహించే కార్యక్రమం కూడా తమ ప్రణాళికలో భాగంగా స్కూల్ ప్రిన్సిపాల్ బృందా తెలిపారు. జాతీయ భద్రతా మాసోత్సవాల సందర్భంగా రహదారి భద్రత ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడంతో పాటు శ్రీసిటీ ప్రాంతాన్ని ప్రమాద రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడంలో తమ వంతు భాధ్యతగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు.



# జిఎం కార్యాలయం ప్రారంభించాలి


–సత్తుపల్లి లో జిఎం కార్యాలయం ప్రారంభించాలి.
–డైరెక్టర్ ( పి . పి ) కి వినతి పత్రం ఇచ్చినఐ.ఎన్.టి.యు.సి నాయకులు.

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జె.వి.ఆర్ - సి.హెచ్.పి , జె.వి.ఆర్ డిస్పెన్సరీ లలో పని చేసే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మరియు పి.వి.ఎన్ ( సింగరేణి ) కాలనీ మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో కొప్పుల వెంకటేశ్వర్లు డైరెక్టర్ ( ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ ) గారికి ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా సత్తుపల్లి నుండి సుమారు పన్నెండు మిలియన్ టన్నుల ( 12.4 ) బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం మరియు పలు సమస్యల పరిష్కారానికై వెంటనే జి.ఎం కార్యాలయం ప్రారంభించాలి. జే.వి.ఆర్ ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి , కిష్టారం ఓసి ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలి. సత్తుపల్లి సింగరేణిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 3500 మంది ఉద్యోగుల కుటుంబాలు మరియు భూనిర్వాసితుల కుటుంబాల ఆరోగ్యం విషయమై జే.వి.ఆర్ డిస్పెన్సరీని అన్ని వసతులతో ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలి. ఉద్యోగులు నివసించే పి.వి.ఎన్ కాలనీ ప్రారంభించి సుమారు మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కమ్యూనిటీ హాల్ , ఓపెన్ జిమ్ , వాకింగ్ ట్రాక్ , సూపర్ బజార్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలి.కాలనీ నుండి ఉద్యోగులు డ్యూటీ కి వెళ్లే రోడ్డు మార్గం ప్రక్కన స్మశాన వాటిక కు ప్రహారీ గోడ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలి. పి.వి.ఎన్ కాలనీ సత్తుపల్లి పట్టణానికి శివారులో ఉండటం వలన భద్రతా నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలి.సత్తుపల్లి లో వై - జంక్షన్ వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున వై - జంక్షన్ నుండి జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ వరకు సెంట్రల్ లైటింగ్ తో కూడిన డబుల్ రోడ్డు వేపించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పై సమస్యలపై సానుకూలంగా స్పందించి తొందరలో పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు పంపిస్తామని డైరెక్టర్ ( పి అండ్ పి ) గారు హామీ ఇచ్చారు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి జి.ఎం చర్చల ప్రతినిధి చెన్నకేశవరావు , బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్ , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జె. వి. ఆర్ ఓ. సి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె. వి.ఆర్ - సి.హెచ.పి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐవి రెడ్డి నాయకులు కిషన్ రావు , రఫీ , రామచందర్ , చంద్రశేఖర్ , చంద్రగిరి మోహన్ , ఉపేందర్ , రామకృష్ణ , సతీష్ , మహేష్ గుండేటి రమేష్ , చార్లెస్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

**-నేరాల నియంత్రణ కోసం స్పెషల్ టాస్క్..-తూప్రాన్ డీఎస్పీ సోమ వెంకట్ రెడ్డి, సి.ఐ రంగ క్రిష్ణ ఆధ్వర్యంలో నిర్బంధ తనిఖీలు ..**

**-ఒక సిఐ, 8మంది ఎస్ఐలు ..**

**-95 మంది పోలీసు సిబ్బంది తో ఆకస్మిక తనిఖీలు ..**



తూప్రాన్//మనప్రజాప్రతినిధి :నేరాల నియంత్రణ కోసం స్పెషల్ టాస్క్ కార్డన్ సెర్చ్ తో గృహ శోధన చేసి పూర్తి స్థాయిలో సమాచార సేకరించడానికి సోమవారం ఉదయం 500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో తూప్రాన్ డిఎస్పీ ఆధ్వర్యంలో ఒక సిఐ, 8మంది ఎస్ఐలు, 95 మంది పోలీసు సిబ్బంది తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ లో భాగంగా విలువైన సమాచారం తోపాటు పేపర్లు లేని 90 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు సీజ్ చేసి నట్లు తూప్రాన్ డిఎస్పీ వెంకట్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే... మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో తూప్రాన్ డిఎస్పి సోమ వెంకటరెడ్డి, సిఐ రంగాకృష్ణ, ఎస్.ఐ శివానందం ఆధ్వర్యంలో 8 మంది ఎస్ఐలు మొత్తం 105 మంది పోలీస్ సిబ్బందితో పోలీసులు సోమవారం తెల్లవారుజామున కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సర్చ్ లో మొత్తం సరైన పత్రాలు లేని 90 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు పోలీసులు సీజ్ చేశారు. అనంతరం తూప్రాన్ డిఎస్పి సోమ వెంకటరెడ్డి మాట్లాడుతూ సరియైన పత్రాలు లేని వెహికిల్స్ ను సీజ్ చేస్తున్నామని తెలిపారు. 15 రోజులలో పేపర్లు ఇచ్చిన వారికి ద్విచక్రవాహనాలు కానీ ఆటోలు కానీ తిరిగి ఎవరివి వారికి అందజేస్తామని తెలిపారు. ఎవరైనా అనుమానితులు కనిపించినచో తమకు తెలియజేయాలని అన్నారు. శాంతి భద్రతల దృష్ట్యా తనిఖీలు చేస్తున్నామని అన్నారు. కార్డన్ మరియు శోధన ద్వార తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ప్రాంతాన్ని చుట్టుముట్టి అనుమానాస్పదంగా ఉన్న వారిని విచారించి, డబుల్ బెడ్ రూమ్ ప్రాంగణంలో వ్యూహాత్మకంగా శోధించినట్లు తెలిపారు. ఇది ప్రాథమిక సాంఘీక శక్తుల ఆట కట్టించడానికి నిరోధక కార్యకలాపాలలో భాగంగా నిర్వహించినట్లు తెలిపారు. ఇంటి అన్వేషణ (పునరావృతం) కార్డన్ అండ్ నాక్ ఆపరేషన్‌లో నిరోధక దళాలు చుట్టూ వలయమై లోపలి వారిని బయటకు వెళ్ళకుండా, భయట వారిని లోపలికి రాకుండా భద్రత చర్యలు తీసుకోని ("కార్డన్"). ఆ ప్రాంతాన్ని నివాసితుల నుండి ("నాక్") శోధించడానికి శోధన బృందం సంఘర్షణను నివారించడానికి, శోధనకు ముందు నివాసితులను భవనాలను వదిలి బయటకు రమ్మని పిలిచి వ్యూహాత్మక కాల్‌అవుట్, కార్డన్ అండ్ ఆస్క్ ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. కార్డన్ అండ్ కిక్ లేదా కార్డన్ అండ్ ఎంటర్ ఆపరేషన్ కార్డన్ అండ్ నాక్ కంటే శక్తివంతమైనది. ఇది నివాసితుల అనుమతి పొందకుండానే నిర్వహించ బడుతుంది. పోలీస్ కార్యకలాపాలలో కార్డన్ అండ్ సెర్చ్ అనేది సాపేక్షికంగా కొత్త టెక్నిక్ . ఇది సాధారణ గృహ శోధన అనే పాత పదాన్ని ఆక్రమించింది. ఇది స్టెబిలిటీ అండ్ సపోర్ట్ ఆపరేషన్స్ అనే కొత్త సిద్ధాంతంలో భాగం. గృహ శోధన ను పట్టణ పరిసరాల్లో ఉపయోగిస్తారు. నివాసి కుటుంబానికి వీలైనంత తక్కువ అసౌకర్యం ఉన్న ఇంటిని శోధించడం ఈ మిషన్ యొక్క ఉద్దేశ్యం. "కార్డన్స్" ఆపరేషన్ల సెర్చ్ కోసం మాత్రమే ఉపయోగించబడదు, కానీ ఏ కారణం చేతనైనా ఒక ప్రాంతాన్ని "లాక్ డౌన్" చేయడానికి ఇది ఒక సాధారణ వ్యూహం. కార్డన్ అనేది చాలా సులభమైన మరియు ప్రాథమిక వ్యూహం, దీనికి తిరుగుబాటు నిరోధక కార్యకలాపాలు అవసరం లేదు అని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పకడ్బందీ వ్యూహం తో ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడమే దిని ఉద్దేశ్యం అని అన్నారు. ఇది కేవలం పేపర్లు లేని వాహనాల గురించి కాదు. నేరాల నియంత్రణ కోసం స్పెషల్ టాస్క్ అని అన్నారు.

# హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి






**-రోడ్డు భద్రతా నియమాలు పాటించండి, హెల్మెట్ ధరించండి ఇది మన ప్రాణానికి రక్షణగా నిలుస్తుందని,**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజలకు కలెక్టరేట్ కార్యాలయ వివిధ శాఖల ఉద్యోగులకు సూచించారు.**

మెదక్ కలెక్టరేట్//మనప్రజాప్రతినిధి: మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ ప్రధాన గేట్ వద్ద కార్యాలయంలో వివిధ శాఖల్లో పని చేయుచు బైక్ కలిగిన ఉద్యోగులను హెల్మెట్ ధరించకుండా వచ్చిన వారిని హెల్మెట్ యొక్క ఉపయోగం ట్రాఫిక్ నిబంధనలపై వారికి డిఆర్ఓ భుజంగరావు ఆధ్వర్యంలో సంబంధిత సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు, కలెక్టరేట్ ఉద్యోగులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పలు సూచన చేశారు ప్రయాణం ఎంత ముఖ్యమో గమ్యస్థానం చేరడం కూడా అంతే ముఖ్యమని బైక్ పై ప్రయాణం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లోనూ హెల్మెట్ ధరించకుండా ప్రయాణించవద్దని మనకోసం మన కుటుంబం ఆధారపడి ఉందని మన ప్రాణానికి నష్టం జరిగితే కుటుంబం పెద్దదిక్కుని కోల్పోతుందని గుర్తుంచుకోవాలన్నారు ప్రతి ఒక్కరూ బైక్ కు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను ప్రజలలో చైతన్యం కలిగించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు

# సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలిగా చల్ల శ్రీలతరెడ్డి

మనప్రజాప్రతినిధి//నేరేడు చర్ల:సూర్యాపేట జిల్లా బిజెపి జిల్లా నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన చల్ల శ్రీలతరెడ్డి సూర్యాపేట జిల్లా మరియు నేరేచర్ల మండల్ ప్రజలు ఆధ్వర్యంలో సూర్యపేట్ బిజెపి జిల్లా నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన చల్ల శ్రీలత రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు



BHARATIYA JANATA PARTY - TELANGANA
Dr. ShyamprasadMukherji Bhavan, Kattelamandi, HYD-500 001
040-24653535 fax: 040-24653929, email: bjptsonline@gmail.com

సంఘటన పర్వ్ 2024

భారతీయ జనతా పార్టీ తెలంగాణ సంఘటన పర్వ్ 2024 ఎన్నికలనియమావళి ఆధారంగా రాష్ట్ర ఎన్నికల అధికారి శ్రీ ఎండల లక్ష్మీనారాయణ గారు కింది పేర్లను జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించారు. ఈ ఎన్నికలు జిల్లా ఎన్నికల అధికారుల సమక్షంలో నిర్వహించడం జరిగినది,ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయి.

| # | జిల్లా పేరు | జిల్లా అధ్యక్షుల పేరు | అసెంబ్లీ నియోజకవర్గం | రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల పేరు |
|---|---|---|---|---|
| 1 | నారాయణపేట | శ్రీ కె.సత్య యాదవ్ | కొడంగల్ | సిపిరి వెంకటయ్య |
| | | | నారాయణపేట | కే.వెంకట్ రాములు |
| | | | మక్తల్ | కాంబీజాపురం రాములు |
| 2 | సూర్యాపేట | శ్రీమతి శ్రీలత రెడ్డి | హుజూర్ నగర్ | చింతలపూడి ఉమా మహేశ్వర్ రావు |
| | | | కోదాడ | యడ్లపల్లి వెంకట నరసయ్య |
| | | | సూర్యాపేట | రంగినేని ఉమ |
| | | | తుంగతుర్తి(ఎస్సి) | వంగూరి రమేష్ |
| 3 | నిర్మల్ | శ్రీ రితేష్ రాథోడ్ | ఖానాపూర్ (ఎస్టీ) | ఆకుల శ్రీనివాస్ |
| | | | నిర్మల్ | దశరథ్ పాచ్చెట్టి |
| | | | నిర్మల్ | ఆడెప్పు లలిత |
| | | | ముధోల్ | పోతుగంటి సతీశ్వర్ రావు |
| | | | ముధోల్ | కేశెట్టి అశోక్ |
| 4 | సిద్ధిపేట | శ్రీ బైరి శంకర్ ముదిరాజ్ | హుస్నాబాద్ | తోట స్వరూప |
| | | | సిద్ధిపేట | వంగ రామచంద్ర రెడ్డి |
| | | | దుబ్బాక | మేక వేణు మాధవ్ |
| | | | గజ్వేల్ | సింగం సత్తయ్య |
| | | | గజ్వేల్ | సంకి యాదగిరి |
| 5 | రాజన్న సిరిసిల్ల | శ్రీ ఆర్.గోపి ముదిరాజ్ | వేములవాడ | కోళ్ల కృష్ణ స్వామి |
| | | | సిరిసిల్ల | జ్ఞాన రామస్వామి |

తేదీ: 18-02-2025

కే.గీతా మూర్తి
రాష్ట్ర సహ ఎన్నికల అధికారి

Page 1 of 1



# యూనివర్సిటీ నిర్మాణం వేగవంతం చేయాలి



**-మెదక్ జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమిని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు .**

మెదక్ జిల్లా పాపన్నపేట//మనప్రజాప్రతినిధి:మంగళ వారం పాపన్న పేట మండలం లో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు ముం దుగా పాపన్న పేట మండలంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి భూమికి సంబంధించి వివిధ ప్రదేశాలను సంబంధిత ఆర్డీవో, రమాదేవి , ఇంచార్జ్ తాసిల్దార్ మహేందర్ గౌడ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన 10 నుండి 15 ఎకరాల భూమి ని గుర్తించేందుకు పాపన్నపేట మండలంలో తమ్మాయిపల్లి గ్రామంలో మరియు పాపన్నపేట గ్రామంలోని భూమిని చూడడం జరిగిందని తెలిపారు. అనువైన భూమికి సంబంధించి భూ పరిపాలన విభాగం హైదరాబాద్ వారికి ప్రతి పాదనలు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ రమాదేవి ఇన్చార్జి డిప్యూటీ తాసిల్దార్ మహేందర్ గౌడ్ సంబంధిత రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయితో పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు రిమాండ్



సిరిసిల్ల//మనప్రజాప్రతినిధి: సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కే కృష్ణ మాట్లాడుతూ నిందితులు ఆంకార్ ప్రనీత్, గొల్లపెల్లి కార్తికేయన్, ఆకునూరి శివాజీ, ఆకునూరి మనిదీప్ నలుగురు స్నేహితులు. వారికి గంజాయి తాగే అలవాటు కలదు. చాలా కాలం నుండి వారు గంజాయి త్రాగుటకు అలవాటు పడినారు. గతములో వారు గంజాయి కేసులో పోలిస్ వారికి దొరికి జైలు కి కూడా పోయి వచ్చినారు. వారు గంజాయి సిరిసిల్ల కు చెందిన ఒక వ్యక్తి వద్ద కొనే వారు. అతడు ప్రస్తుతం కరీంనగర్ లో ఉంటున్నాడు. అతను కరీంనగర్ లో గంజాయి అమ్ముతున్నది తెలుసుకొని. వారు గంజాయి అవసరము పడ్డప్పుడల్లా నలుగురు డబ్బులు జమ చేసుకొని కరీంనగర్ బస్ స్టాండ్ కు వెళ్లి అతని వద్ద వారు గంజాయి కొనుక్కొని వచ్చి సిరిసిల్లలోని బతుకమ్మ ఘాట్ దగ్గరలోని మడేలయ్య గుడి ముందర ఒక బండ కింద పెట్టుకొని తాగుతున్నారు. గత నాలుగు రోజుల క్రితం వారు నలుగురు ఒక్కొక్కరు 2,500/- రూపాయల చొప్పున మొత్తం 10,000/- రూపాయలు జమ చేసుకొని కరీంనగర్ కు వెళ్లి అక్కడ బస్టాండ్ వద్ద (400) గ్రాముల గంజాయిని రు.10,000/- ఇచ్చి కొనుక్కొని సిరిసిల్లకు వచ్చి అట్టి గంజాయిని సిరిసిల్ల లోని బతుకమ్మ ఘాట్ దగ్గరలోని మడేలయ్య గుడి ముందర ఒక బండ కింద పెట్టుకొని కొంత త్రాగి మిగితాది అక్కడే దాచిపెట్టి మల్లి, అదే విదంగా తేది 17-02-2025 రోజున వారు నలుగురు గంజాయి తాగడానికి రాగా వారిని పట్టుకొని వారి వద్ద నుండి గంజాయిని స్వాదిన పరుచుకోన్నాము అని తెలిపినాడు. నిందుతుని వివరాలు : 1. ఆంకార్ ప్రనీత్, తండ్రి: మల్లేశం, 24 సంవత్సరాలు, నివాసము:నగర్, సిరిసిల్ల 2. గొల్లపెల్లి కార్తికేయన్, తండ్రి: పర్శారం, వయస్సు:19 సం.లు, నివాసము: అంబేద్కర్ నగర్, సిరిసిల్ల 3. ఆకునూరి శివాజీ, తండ్రి: ఆంజనేయులు, వయస్సు:19 సం.లు, వృత్తి: స్టూడెంట్, నివాసము: అంబేద్కర్ నగర్, సిరిసిల్ల 4. ఆకునూరి మనిదీప్, తండ్రీ: దేవరాజు, వయస్సు: 20 సం.లు, వృత్తి: స్టూడెంట్ నివాసము: అంబేద్కర్ నగర్, సిరిసిల్లమరి కొంతమంది..స్వాదీనం చేసుకున్న వస్తువులు:1.100 గ్రాముల గంజాయి. గంజాయి అక్రమంగా రవాణా చేయబడుతున్నందున, యువత సులువుగా గంజాయికి అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకొనే అవకాశం ఉన్నది కావున ఎవరయినా గంజాయిని మరియు గంజాయితో తయారు చేసిన పదార్థములను తీసుకొన్న, రావాణ చేసిన, కొన్న, అమ్మిన వారిపై చట్ట రిత్య చర్య తిసుకోనబాడునని హెచ్చరించినారు.

# శ్రీరేణుక మాత 31 వ వార్షికోత్సవలు ఘనంగా



**-శ్రీరేణుక మాత 31 వ వార్షికోత్సవలలో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డిలి**

మెదక్//మనప్రజాప్రతినిధి: మెదక్ పట్టణంలో పసుపులేరు ఒడ్డున వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ 31 వ వార్షిక ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి . ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ జిల్లా ప్రజలపై రేణుక మాత అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం గౌడ సంఘం అధ్యక్షులు మంగ. రమేష్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్లు మామిళ్ళ ఆంజనేయులు ఆర్కే. శ్రీనివాస్, జయరాజ్, నాయకులు గడ్డమీది.కృష్ణ గౌడ్, లింగారెడ్డి, చంద్రశేఖర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.